## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం


# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 190 సోమవారం, ఫిబ్రవరి 10, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2

## ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని

# కష్టాల నుంచి బయటపడ్డారు

### ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు స్పందన

### ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలు పట్టించుకోలేదని వెల్లడి

### ఓటేసిన పాపానికి ప్రజలను కాటేశారని విమర్శలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రోజు ఢిల్లీలో బీజేపీ గెలుపు, కేవలం ఢిల్లీ ప్రజల గెలుపు కాదని... ఇది దేశ ప్రజల గెలుపు కూడా అని అభివర్ణించారు. పీపుల్స్ ఫస్ట్ అనే మోడల్ మాత్రమే పని చేస్తుందని ఈ ఎన్నిక మరోసారి నిరూపించిందని అన్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని, ఇది చారిత్రాత్మకం అని వివరించారు. కొందరు నేతలు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి కొందరు నేతల వల్ల రాజకీయ కాలుష్యం పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి

(మిగతా 2వ పేజీలో)

# దక్షిణాది రాష్ట్రాలు ఏకమై పోరాడాలి: సీఎం రేవంత్



### దక్షిణాది రాష్ట్రాలు ఏకమై పోరాడాలి: సీఎం రేవంత్

### ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ

### కేజ్రీవాల్ హరియాణాలో కాంగ్రెస్‌ను దెబ్బతీశారు.

### ఇది ఆయనకు ఢిల్లీ ఎన్నికల్లో ప్రతికూలమైంది.

### మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాజ్యాంగం ప్రసాదించిన గ్యారంటీలు, హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ వివక్షాపూరిత వైఖరికి నిరసనగా దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడుకునేందుకు కలిసి పోరాడాలన్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆదివారం జరిగిన 'మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్'సదస్సులో 'తెలంగాణ రైజింగ్, దక్షిణాది రాష్ట్రాలెందుకు కలిసి పనిచేయాల'నే అంశాలపై ప్రసంగించారు. "ఉత్తురాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కారణంగా మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నందుకు కేంద్ర పెద్దలు దక్షిణాదిని శిక్షిస్తున్నారా? కేంద్రం అన్ని రాష్ట్రాలకు సమాన తోడ్పాటు ఇవ్వడం లేదు. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలపై వివక్ష చూపుతోంది.."అని రేవంత్ ఆరోపించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను జనాభా ప్రాతిపదికన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని పేర్కొన్నారు.

తెలంగాణ రైజింగ్ అనేది నినాదం మాత్రమే కాదుని, అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని రేవంత్ చెప్పారు. తెలంగాణను దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలపాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. దాదాపు 200 బిలియన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ జీడీపీని 2035 సంవత్సరం నాటికి ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌ను న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, మూసీ పునరుజ్జీవం లాంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. దేశానికి డేటా సెంటర్, పంప్డ్ స్టోరేజీ హబ్‌గా తెలంగాణ నిలవబోతోందన్నారు. దేశంలోని నాలుగు దిక్కులకు అనుసంధానమై దక్షిణాది రాష్ట్రాలకు ముఖద్వారంగా ఉన్న తెలంగాణను దేశానికి లాజిస్టిక్ సెంటర్‌గా నిలపాలని ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. సదస్సులో భాగంగా మాతృభూమి ఎడిటర్ మనోజ్.కె.దాస్‌తో పాటు పలువురు సభికులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానాలు ఇచ్చారు. ఆయా అంశాలు ఆయన మాటల్లోనే..

"ఎన్నికల్లో జాతీయ నేతలను రంగంలోకి దింపితేనే పెద్ద మొత్తంలో ఓట్లు వస్తాయి. 'రేవంత్‌రెడ్డికి ఓట్లేయండి' అని అడిగితే.. ఆయన రెడ్డి, అగ్రకులం అంటారు. బీసీలు, ఎస్సీలంటూ రకరకాల

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు..

### రేపు సుప్రీం కోర్టులో విచారణ



## 60 లక్షల మందిని కాంగ్రెస్ ఏం చేసింది: బండి సంజయ్




## ఎన్నిసార్లు చెప్పినా మారరా?..

# హైడ్రాను హెచ్చరించిన హైకోర్టు

హైదరాబాద్: 'ఎన్నిసార్లు చెప్పినా మీరు మారరా? అక్రమ నిర్మాణమని శుక్రవారం నోటీసులిచ్చి.. శనివారం హాజరుకు ఆదేశాలిచ్చి.. ఆదివాఋరం కూల్చివేస్తారా? అంత తొందరేముంది? కూల్చి వేతలు చేపట్టే ముందు సహేతుక సమయం ఇవ్వాలి కదా?' అని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అబ్దుల్లాపూర్‌మొట్ మండలం కోహెడ గ్రామంలోని తన ఆస్తుల కూల్చివేతను సవాల్ చేస్తూ సామ్రెడ్డి బాల్‌రెడ్డి హైకోర్టులో ఆదివారం హౌజ్‌మోషన్ పిటిషన్ దాఖులు చేశారు. హైడ్రా నోటీసులు చట్టవిరుద్ధమని, వాటిని రద్దు చేస్తూ ఆదేశాలివ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్‌కు న్యాయమైన అవకాశం ఇవ్వకుండా తదుపరి చర్యలు తీసుకోవద్దని హైడ్రాను ఆదేశించారు. అవసరమైన పత్రాలు సమర్పించడానికి పిటిషనర్‌కు ఒక వారం సమయం ఇచ్చారు. ముఖ్యంగా సెలవు దినాల్లో కూల్చివేతలు చేపట్టవద్దని, కాదని చేపడితే కఠిన చర్యలు ఉంటాయని హైడ్రాను హెచ్చరించారు. ఒక్కరోజులో పత్రాలు సమర్పించటం ఎలా సాధ్యం?..: తన ఆస్తులకు సంబంధించిన పత్రాలు సమర్పించేందుకు హైడ్రా ఒక్క రోజే సమయం ఇచ్చిందని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. 'అక్రమ నిర్మాణమని శుక్రవారం అధికారులు నోటీసులు

(మిగతా 2వ పేజీలో)

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 31మంది మావోయిస్టుల మృతి



ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ నేషనల్ పార్క్ అడవుల్లో భద్రతా దళాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు జవాన్లు మృతి చెందారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. గాయపడిన జవాన్లను హెలికాప్టర్‌లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. మావోయిస్టులు, జవాన్లకు మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజాపూర్ జిల్లా కేంద్రంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. కాగా, మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. నెలరోజుల్లో 100 మందికిపైగా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. మావోయిస్టుల ఏరివేత ప్రక్రియను భద్రతా బలగాలు ముమ్మరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, నారాయణ్‌పూర్, బస్తర్ సహా పలు మావోయిస్టులు హవా ఉన్న జిల్లాల్లో

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు.. రేపు సుప్రీం కోర్టులో విచారణ

ఢిల్లీ: పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ సోమవారం సుప్రీం కోర్టులో విచారణకు రానుంది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఇంతకు ముందు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

**కేటీఆర్ రిట్ దాఖలు**

ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కాలయాపన చేస్తున్నారంటూ కేటీఆర్ సుప్రీంకోర్టులో జనవరి 29వ తేదీన రిట్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోర్టును కోరారు. అయితే ఫిరాయింపులపై బీఆర్ఎ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ విచారణ నడుస్తోంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి 10వ తేదీన విచారణ చేస్తామని ద్విసభ్య ధర్మాసనం తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్,అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి , సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించిన సంగతి తెలిసిందే. వీళ్లపై అనర్హత వేటు వేయాలని కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు.

**మరో పిటిషన్‌లో..**

ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సహా పలువురు స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ గవాయ్, అగస్టిన్ జార్జ్ మసీహ్లాతో కూడిన ధర్మాసనం ఆ పిటిషన్‌ను శుక్రవారం(జనవరి 31న) విచారణ జరిపింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లోగా చర్యలు తీసుకోవాలని కిందటి ఏడాది మార్చి తెలంగాణ హైకోర్టు ఆదేశించిందని, అయితే కోర్టు ఆదేశాలను తెలంగాణ స్పీకర్ ధిక్కరించారని, కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదని పాడి కౌశిక్‌రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే.. సంబంధిత ఎమ్మెల్యేలకు ఇప్పటికే స్పీకర్ నోటీసులు జారీ చేశారని అసెంబ్లీ సెక్రటరీ, తెలంగాణ స్పీకర్ తరఫున సీనియర్ లాయర్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. ఫిరాయింపుల వ్యవహారాల్లో స్పీకర్ తొందరపాటు నిర్ణయాలు సరికాదని గతంలో సుప్రీం కోర్టు చెప్పడాన్ని ఆయన బెంచ్ ముందు ప్రస్తావించారు. కాబట్టి, స్పీకర్ నిర్ణయానికి తగు సమయం కావాలని ఆయన కోరారు. అయితే.. ఇంకెంత కాలం ఎదురుచూస్తారని, మహారాష్ట్రలో లాగా ఎమ్మెల్యేల పదవికాలం అయ్యేదాకా ఎదురు చూస్తారా? అని సుప్రీం కోర్టు తెలంగాణ స్పీకర్‌పై అసహనం వ్యక్తం చేసింది. దీంతో స్పీకర్ అడిగి చెప్తానని లాయర్ రోహత్గి చెప్పడంతో విచారణను సుప్రీం కోర్టు వాయిదా వేసింది. రేపు (ఫిబ్రవరి 10న) కౌశిక్ రెడ్డి ఎస్ఎల్‌పీ, కేటీఆర్ రిట్ పిటిషన్‌లను కలిపి సుప్రీం కోర్టు విచారణ జరపనుంది.



# దక్షిణాది రాష్ట్రాలు ఏకమై పోరాడాలి: సీఎం రేవంత్

విభేదాలు సృష్టిస్తారు. జాతీయ నాయకత్వం పేరు చెప్పి ఓట్లు అడిగితే ఈ భావనలు రావు. అందుకే సర్పంచ్ ఎన్నికల్లో అయినా బీజేపీ నరేంద్ర మోదీని చూపించే ఓట్లు అడుగుతుంది. గ్రామ సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు, మోదీకి ఏం సంబంధం? కాంగ్రెస్ ఆ లింకు మిస్సవుతోందనేది నా పరిశీలన. పార్టీ కూడా ఆ దిశగా ఆలోచించాలి. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి. దక్షిణాది ప్రజలు ఏవిధంగానైనా పోరాడేందుకు ఏకం కావాలి. తప్పనిసరైతే ఈ విషయంలో నేను చొరవ తీసుకుంటా. కేజ్రీవాల్ హరియాణాలో కాంగ్రెస్‌ను దెబ్బతీశారు. ఇది ఆయనకు ఢిల్లీ ఎన్నికల్లో ప్రతికూలమైంది. అంతిమంగా బీజేపీ లాభపడింది. ఈ విషయంలో ఇండియా కూటమి ఆలోచించాలి. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపడితే బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో గెలిచే సీట్లతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు. అప్పుడు దక్షిణాది రాష్ట్రాల అవసరమే ఉండదు. ఇది ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది. నియోజకవర్గాలను పెంచాల్సి వస్తే ప్రస్తుతమున్న సీట్ల ప్రకారమే.. ప్రతి రాష్ట్రంలోనూ 50శాతం సీట్లు పెంచాలని ప్రధాని మోదీని కోరాను. ఒక దేశం%-%ఒక ఎన్నికను మేం అంగీకరించబోం. జాతీయ స్థాయి ఎన్నికలు వేరు, రాష్ట్రాల ఎన్నికలు వేరు. రాష్ట్రాల ప్రాథమిక హక్కులను హరించలేరు. రాష్ట్రాలన్నింటినీ మోదీ తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని అనుకుంటున్నారు. రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చాలనుకుంటున్నారు. కేంద్ర జాబితా, రాష్ట్రాల జాబితా, ఉమ్మడి జాబితా అని రాజ్యాంగం నిర్ణయించింది. కానీ మోదీ మాత్రం అంతా కేంద్రం చేతుల్లోనే ఉండాలంటున్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు దీన్ని పూర్తిగా పసిగట్టడం లేదు. మేధావులు దీనిపై ఆలోచన చేయాలి. ఒక దేశం ఒక ఎన్నిక వంటి అంశాల్లో ప్రజా ఉద్యమం అవసరం. కేరళ ప్రభుత్వం కేవలం సంక్షేమంపై పనిచేస్తోందే తప్ప అభివృద్ధి, పెట్టుబడులపై దృష్టి సారించడం లేదు. కేరళకు అనేక అవకాశాలున్నాయి. పర్యాటకం, ఎనర్జీ, పెట్టుబడులపై పాలసీలు రూపొందించుకోవాలి. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ సరైన గౌరవం ఇవ్వలేదనేది బీజేపీ, నరేంద్ర మోదీ వాట్సాప్ యూనివర్సిటీ సృష్టించిన భావన మాత్రమే. ఆ వర్సిటీ అనేక అపోహలను సృష్టిస్తోంది. ఆ మాయాజాలంలో పడొద్దు."

## ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు

అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు. ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలని... కానీ ఏపీ, ఢిల్లీలో ఈ అంశాలు తిరోమగనం చెందాయని అన్నారు. అయితే... ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు వెల్లడించారు. గుజరాత్ లో సుస్థిర పాలన కారణంగా వృద్ధి రేటు బాగా పెరిగిందని తెలిపారు. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ లో తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. మోదీ విధానాలు సరైనవని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ లో మోదీ తెచ్చిన విధానాలు అత్యుత్తమ ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

# 60 లక్షల మందిని కాంగ్రెస్ ఏం చేసింది: బండి సంజయ్

నల్గొండజిల్లా:తెలంగాణలో జరిగే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారు. ఆదివారం(ఫిబ్రవరి9) నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీ అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. 'దేశంలో అధికార పార్టీకి అభ్యర్థులే కరువైంది తెలంగాణలో మాత్రమే. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే. రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరింది. కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీష్ రావు జైలుకి పోతారని అన్నారు ఏమైంది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు,ఫాంహౌస్ కేసులో జైలు అన్నారు ఏమైంది. ఈ ఫార్ములా కేసులో సుప్రీం కోర్టు చెప్పినా ఎందుకు విచారణ ఆగింది. నిరుద్యోగ భృతి నాలుగువేలు ఏమైంది. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం 56 వేల అప్పు ఉంది. ఏడాదిలోపు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఏమైంది. తెలంగాణలో విద్యాశాఖ మంత్రే లేడు. స్కూళ్లలో చాక్‌పీసులు కొనుగోలుకు నిధులు లేవు. విద్యా వ్యవస్థ అంతా అర్బన్ నక్సల్స్ చేతిలోకి వెళ్లింది. మోదీ ప్రభుత్వం అంబేద్కర్,భగత్ సింగ్,ఆజాద్ వీర్ సావర్కార్‌ను తయారు చేయాలని అనుకుంటోంది. రేవంత్ సర్కార్ చంద్ర పుల్లారెడ్డి లాంటి నక్సలైట్లను తయారు చేయాలనుకుంటోంది. 317 జీవోపై కొట్లాడి జైలుకు పోయింది మేమే. కులగణన పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం కాంగ్రెస్ చేసింది. కేసీఆర్ సకల జనులసర్వే చేయించి రిపోర్ట్‌ను సంకలో పెట్టుకున్నాడు.కేసీఆర్ సర్వేలో బీసీల శాతం 51 ఉంటే రేవంత్ సర్వేలో 46 శాతం వచ్చింది. కుల గణనే ఒక బోగస్.తెలంగాణలో ఓటర్లు 3.34 కోట్లు ఉంటే జనాభా 3.7 కోట్లు ఉండటం ఏంటి. తెలంగాణలో 4.3 కోట్లు జనాభా ఉండాల్సి ఉంది.మిగతా 60 లక్షల మందిని కాంగ్రెస్ హత్య చేసిందా? ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారు. జీహెచ్ఎంసీ ఎన్నికలలో ముప్పై మంది బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ముస్లింలు గెలిచారు.బీసీ సంఘాలు ఎటుపోయాయి. తెలంగాణలో హిందువులు అడుక్కోవాలా. రేవంత్ రెడ్డి గ్యాంగ్,ఓవైసీ కుటుంబం హిందువులను రాచిరంపాన పెడుతున్నారు' అని బండి సంజయ్ ఫైరయ్యారు.

# ఎన్నిసార్లు చెప్పినా మారరా?.. హైడ్రాను హెచ్చరించిన హైకోర్టు

జారీ చేశారు. వ్యక్తిగతంగా హాజరుకావాలని శనివారం సమయం ఇచ్చారు. ఆ వెంటనే ఆదివారం కూల్చివేత ప్రక్రియ చేపట్టారు. టైటిల్ లింక్ పత్రాలు, పట్టాదార్ పాస్‌బుక్, ఇతర అన్ని డాక్యుమెంట్లతో రావాలని ఆదేశించిన అధికారులు.. ఒక్క రోజే సమయం ఇచ్చారు. అధికారుల తీరు చట్టవిరుద్ధం. నోటీసులను నిలుపుదల చేస్తూ ఆదేశాలు ఇవ్వండి' అని కోరారు. దీంతో హైడ్రా తీరుపై అసహనం వ్యక్తంచేసిన ధర్మాసనం.. వారంలోగా అధికారులకు డాక్యుమెంట్లు అందజేయాలని ఆదేశించింది. వాటిని పరిశీలించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిస్తూ విచారణను వాయిదా వేసింది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 31మంది మావోయిస్టుల మృతి

భద్రతా బలగాలు, పోలీసుల ఆపరేషన్లు వేగవంతం చేశాయి. భద్రతా బలగాలు.. నక్సల్స్ ఎదురుపడగానే కాల్పులు జరుపుతున్నాయి. వారి నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లలో భారీగా నక్సల్స్ మృతి చెందుతున్నారు. గత కొన్ని నెలలుగా పదుల సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కాగా, ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులోని గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతా బలగాలు, నక్సల్స్‌కు జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మందికిపైగా మావోయిస్టులు మరణించారు. ఈ ఘటనలో మరో మావోయిస్టు అగ్రనేత కూడా చనిపోయిన సంగతి తెలిసిందే.

# బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ 'చలో కామారెడ్డి': కేటీఆర్

## కాంగ్రెస్ 'కామారెడ్డి డిక్లరేషన్'ను గుర్తుచేసేందుకు సభ

## నేటి నుంచి క్షేత్రస్థాయిలో బీసీ చైతన్య సభలు



హైదరాబాద్: కులగణన పేరుతో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బీఆర్ఎస్ ఆరోపించింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 'కామారెడ్డి డిక్లరేషన్'లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అక్కడే 'చలో కామారెడ్డి' పేరిట భారీ సభ నిర్వహించాలని నిర్ణయించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అధ్యక్షతన ఆదివారం తెలంగాణ భవన్‌లో పార్టీ బీసీ నేతల సమావేశం జరిగింది. సుమారు 500 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని ప్రభుత్వం నెరవేర్చేలా ఒత్తిడి తెచ్చేందుకు త్వరలో చలో కామారెడ్డి సభను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు వారం రోజులపాటు మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో సమావేశాలు, ప్రెస్‌మీట్లు నిర్వహించాలని తీర్మానించారు. ఈ నెలాఖరులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఇటీవల ప్రకటించారు. ఆ సభకు అంతరాయం కలగకుండా చలో కామారెడ్డి సభ నిర్వహించాలని నిర్ణయించారు. కాగా, కేటీఆర్ సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని కోస్గిలో రైతుల సభలో పాల్గొననున్నారు.

**కులగణన నివేదిక ఒక చిత్తు కాగితం**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పుల తడక అని కేటీఆర్ విమర్శించారు. పార్టీ బీసీ నేతల సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రీసర్వే చేసి కులాలవారీగా కచ్చితమైన లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీల జనాభాను 5.5 శాతం తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని విమర్శించారు. కులగణన నివేదిక చిత్తుకాగితంతో సమానమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, ఇండ్ల కేటాయింపులు, ఆరు గ్యారంటీల్లో తమ వాటా తగ్గుతుందేమోనని ఎంబీసీలు, బీసీలు భయపడుతున్నారని కేటీఆర్ అన్నారు. 'కాంగ్రెస్ ఎమ్మెల్సీయే కులగణన సర్వేను చిత్తు కాగితంతో సమానమని తగులబెట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తారని భావించాం. బిల్లు తేలేదు కానీ.. సొల్లు మాత్రం చెప్పారు' అని కేటీఆర్ మండిపడ్డారు.

**బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ మాత్రమే**

రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ మాత్రమేనని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు 50 శాతానికి పైగా టికెట్లు ఇచ్చామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో 34 సీట్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, 19 సీట్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై సోమవారం నుంచి నియోజకవర్గాలు, మండలాలు, జిల్లా కేంద్రాల వారీగా ప్రజలను చైతన్యం చేస్తామని ప్రకటించారు. బీసీలకు న్యాయం చేయడానికి రాజ్యాంగ సవరణ ఎందుకు చేయటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు.



# మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రాల్లో రత్నాల భూమిగా, సిట్జర్లాండ్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన మణిపూర్? రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మణిపూర్ సీఎం ఎన్ బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు బీరెన్ సింగ్ సమర్పించారు. మణిపూర్ అల్లల్లు. రెండు జాతుల మధ్య రేగిన వైరం. ఎంతటి హింసకు దారి తీసిందో అంతా చూశాం. ఇప్పటికీ ఇదే విషయంలో మణిపూర్ రగులుతూనే ఉంది. ఈ హింసకు మూల కారణమైన కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టి నిలిపేలా చేసింది. అయితే, ఈ అల్లర్ల వెనుక సీఎం బీరేన్ సింగ్ ఉన్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ తరుణంలో ఇటీవల బీరేన్ సింగ్.. హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. భేటీ అనంతరం, కొద్ది సేపటి క్రితం బీరేన్ సింగ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనా చేశారు.

# కోళ్లకు అంతు చిక్కని వైరస్.. రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్!



హైదరాబాద్ : ముక్క ముట్టందే ముద్ద దిగడం లేదా? అయితే తస్మాత్ జాగ్రత్త. అంతుచిక్కని వైరస్‌తో కోళ్లు గుడ్లు తేలేస్తున్నాయి. ఇటీవల మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లో కోళ్లకు అంతు చిక్కని వైరస్ ప్రభలింది. ఫలితంగా వేలాది కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ తరుణంలో కేంద్రం అప్రమత్తమైంది. కోళ్లకు సోకుతున్న అంతుచిక్కిన వైరస్ పట్ల అప్రత్తంగా ఉండాలని రాష్ట్రాల్ని అలెర్ట్ చేసింది. ఈ తరుణంలో కేంద్రం ఆదేశాలతో తెలంగాణ పశు సంవర్ధక శాఖ అప్రమత్తమైంది. పశు సంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి గోష్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అనారోగ్యంతో వైరస్ సోకిన కోళ్ళను దూరంగా పూడ్చిపెట్టలని సూచించింది. వైరస్ సోకిన కోళ్ళ తరలింపులో కనీస జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. మరోవైపు, కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంప్ గ్రామంలో ఆదివారం అంతుచిక్కని వ్యాధితో వేలాది కోళ్లు మృతి చెందాయి. ఇప్పటికే తిర్మలాపూర్, బీర్కూర్ మండలంలోని చించోలి, కిస్టాపూర్ ఫారాల్లో 6వేలకు పైగా బాయిలర్ కోళ్లు మృతి చెందడంపై నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ భేటీ

డిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సమావేశమయ్యారు. దీనికి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిషి సహా గెలిచిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆప్ ఓటమికి సంబంధించిన కారణాలపై సుదీర్ఘంగా విశ్లేషించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కూడా పార్టీ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ చర్చించారు. అయితే ప్రతిపక్ష నేతగా ఎవరు అనే అంశంపై ఎటువంటి చర్చ జరగలేదని భేటీ తర్వాత మీడియాకు స్పష్టం చేశారు అతిషి. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగలేదని అతిషి విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎక్కడ చూసినా అవినీతే కనిపించిందని ఆమె మండిపడ్డారు. బహిరంగంగా ఓటర్లకు డబ్బులు పంచడమే కాకుండా , మద్యాన్ని కూడా ఏరులై పారించారన్నారు. దీనికి ఢిల్లీ పోలీసులే సాక్ష్యమన్నారు అతిషి. పోలీసుల సాక్షిగానే బీజేపీ అక్రమాలకు పాల్పడిందన్నారు. ఇందులో పోలీసులదే ప్రధాన పాత్ర అయితే ఇంకెవరికి చెప్పుకుంటామని మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తప్పు చేసిన వాళ్లు పోలీసులే అయితే ఇక జైల్లో ఎవరిని పెడతారన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారని ఆమె దుయ్యబట్టారు. కాగా, నిన్న(శనివారం) వెలువరించిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 48 సీట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటే, ఆప్ 22 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. రెండు పర్యాయాలుగా ఢిల్లీ పీఠాన్ని సాధిస్తూ వస్తున్న ఆప్.. ఈసారి ఎన్నికల్లో ఘోర పరా భవం ఎదురైంది.ఆప్ నుంచి పోటీ చేసిన కీలక నేతల్లో అతిషి మినహా మిగతా వారు ఓటమి చెందారు. కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలు సైతం ఈ ఎన్నికల్లో ఓటమి చెందడం ఆ పార్టీకి గట్టి ఎదురుబెబ్బ తగిలినట్లయ్యింది.



## ఢిల్లీలో బిజెపి గెలుపుతో మాచర్లలో సంబరాలు

జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 9, మాచర్ల.

ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించడంతో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్క్ సెంటర్ లో బిజెపి శ్రేణులు స్వీట్స్ పంపిణీ చేసుకుని, గులాబీలు చల్లుకొని సంబరాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్ మాట్లాడుతూ 12 ఏళ్ల ఆమ్ ఆద్మీ పార్టీ పాలనకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘనత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాములకు సతీ సమేతంగా బోనాలు సమర్పణ



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 9, దుర్గి.

పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ హరి హర బాల నాగేంద్ర స్వామి వారి దేవస్థానం లో భక్తుల పూజలు అందుకొంటున్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ,గోపయ్య స్వాములకు సతీ సమేతంగా ఆదివారం బోనాలు సమర్పణ జరిగింది. ఈసందర్భంగా భజనా కార్యక్రమం, అన్నసంతర్పణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ బోనాల సమర్పణ కార్యక్రమంలో మక్కెన అశోక్, పార్ధసారథి, స్వామి వార్ల సేవకులు, గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.



## చింతలపూడి వాణీలు వేదికు విచ్చేసిన ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 9

చింతలపూడి పట్టణం మోడల్ కాలనీ లో జన సైనికుడు ఆకుల మధు ఇంట్లో జరిగిన నూతన వస్త్ర బహుకరణ వేడుకలో హాజరై చిరంజీవులును ఆశీర్వదించిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ మరియు ఆయనతో పాటు మండల, పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని ఫోన్లో పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 9, మాచర్ల.శుక్రవారం రాత్రి హాలియా ప్రాంతంలో జరిగిన ఆక్సిడెంట్ వలన మాచర్ల పట్టణానికి చెందిన షేక్ ఖాసీం చనిపోయారు. వారి కుటుంబసభ్యులను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఫోన్లో పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోస ఇచ్చి మట్టి ఖర్చుల నిమితం 10,000/- ఆర్థిక సహాయం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిక వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9

రామాపురం మండలంకు కుమ్మరపల్లె గ్రామం, బండపల్లికు చెందిన కల్లూరి అన్వార్ బాషా కుమార్తె నిక వేడుకల్లో పాల్గొని ఆశీర్వదిచి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులువైస్ ఎంపీపీ రవిశంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మురళి రెడ్డి, రవీంద్ర రెడ్డి తదితరులు.

# అనంతపురం గంగమ్మ తల్లి ని దర్శించుకున్న వేల మంది భక్తులు

### జాతర నాటికి భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం

### దేవాలయం ఆవరణంలో అలాల్ నిషేధం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 8

అన్నమయ్య జిల్లా లక్కీరెడ్డి పల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ దేవాలయానికి ఆదివారం నాడు వేల మంది భక్తులు గంగమ్మను దర్శించుకుని మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో అమ్మవారికి మొక్కులు మరియు కానుకలు చెల్లించారు గంగమ్మకు ప్రసాదం, పసుపు కుంకుమ, నైవేద్యాలు సమర్పించారు స్నేహితులను బంధువులను పిలుచుకొని అక్కడే అమ్మవారికి బోనాలు పట్టి అందరూ అమ్మవారి ఆవరణం లో భోజనాలు చేశారు. ప్రతి ఆదివారం ఒక చిన్న జాతరల జరుగుతూ ఉంటుంది ఆలయ ఈఓ కే శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ దఫా జరిగే జాతరకు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలియజేశాడు ముఖ్యంగా ప్రతి సంవత్సరం స్త్రీలు మరుగుదొడ్ల సమస్య ఎదుర్కొంటున్నారని ముందు ఉన్నటువంటి మరుగుదొడ్లకు అదనంగా ఈసారి మళ్లీ ఒక ఏడు మరుగుదొడ్లను నిర్మించామని దేవదలయనికి వెనక, ముందు వున్నాయి వాటిని భక్తులు ఉపయోగించుకోవాలని కోరారు జాతర జరిగే ప్రదేశంలో పిచ్చి మొక్కలను ఇప్పటికే తొలగించాం, రంగుల పని కూడా జరుగుతుంది గుంతలను జెసిపి ల సహాయంతో పూడుస్తున్నామని, ఆయన తెలియజేశారు ఈసారి జరిగే జాతరకు విఐపి పాసుల విషయంలో కూడా అందరితో చర్చించి ఒక నిర్ణయానికి వస్తామని తెలియజేశాడు ఇప్పటికే విద్యుత్తు మూడువైర్లలోను నిరంతరంగ సరఫరా జరుగుతోందని గుడిలో లైట్లు గాని, ఫ్యాన్లు గాని అలాగే రంగులు వేయిస్తున్నామని అన్నాడు గుడిలో కానీ ఆవరణంలో కానీ ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని ఆయన భక్తులను కోరాడు హిందూ సంఘాల సూచనల మేరకు ఇప్పటికే ఐదు వారాల నుండి అమ్మవారి ఆవరణంలో అలాల్



పద్ధతిని నిషేధించి జట్కా పద్ధతిని అవలంబిస్తున్నారని తెలియజేశారు రాయలసీమలోనే ఘనంగా జరిగే గంగమ్మ జాతర కు నలుదిక్కుల నుండి గంగమ్మ భక్తుల హాజరై వారి ముక్కులు తీర్చుకొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వివో కే శ్రీనివాసులు, ఆలయ పూజారి, చెల్లు గంగరాజు యాదవ్, , గంగమ్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మైసమ్మ తల్లి గుడి పునరావృత్తం చేయాలి.





జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9 బయ్యారం చెరువు కట్టపై మైసమ్మ గుడిని నిర్మించాలని గ్రామ ప్రజలు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.పెద్ద చెరువు కట్టపై, కట్ట మైసమ్మ తల్లి గుడిని గతంలో కొందరు గుప్త నిధులు ఉన్నాయనే కారణంతో కట్ట మైసమ్మ గుడిని కొందరు దొంగలు కట్ట మైసమ్మ గుడి ఆనవాళ్లు లేకుండా ధ్వంసం చేయడంతో గౌరవనీయులు శ్రీ కోరం కనకయ్య గారు బయ్యారం పెద్ద చెరువు కట్టమీద ధ్వంసం అయిన అమ్మవారి గుడి ప్రాంతాన్ని పరిశీలించి, అమ్మవారిని మరల పున: ప్రతిష్ట చేయడానికి అయ్యే ఖర్చు అంతా నేనే భరిస్తానని చెప్పడంతో, బయ్యారం పెద్ద చెరువుకు, చెరువు కట్టకు, బయ్యారం పెద్ద చెరువు నీటిపారకం గల గ్రామాలకు ఏమైనా అరిష్టం జరుగుతుందని భావించి నష్ట నివారణ చర్యలు చేయాలనే భావనతో ధ్వంసం అయినటువంటి కట్ట మైసమ్మ గుడిని మళ్లీ పునర్ నిర్మాణం చేయడం కోసం ఇల్లందు ఎమ్మెల్యే గౌరవనీయులు కోరం కనకయ్య ఆదేశానుసారం బయ్యారం మండలంలోని పెద్ద చెరువు పరిధిలో గల సమీప గ్రామాల ప్రజలు, నీటి పారకం గల రైతులు, సమీప గ్రామాల కుల పెద్దలు, వివిధ పార్టీల నాయకులు అందరూ ఈరోజు బయ్యారం పెద్ద చెరువు కట్టపై సమావేశం ఏర్పాటు చేసుకొని అమ్మవారి మూలవిరాట్ కు సంబంధించిన పూజారులను పిలిపించి మంచి చెడులను చర్చించి అందరి ఏ కాభి ప్రాయంతో స్థల పరిశీలన చేసి, అమ్మవారి గుడి పునర్నిర్మాణం కోసం వచ్చినటువంటి పూజారులతో మంచి ముహూర్తం రోజు అనగా 21/02/2025 శుక్రవారం రోజున గుడి పనులు ప్రారంభించుటకు పై తేదీని నిర్ణయించినారు. ఈ కార్యక్రమంలో బయ్యారం పిఎసిఎస్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, భూక్య ప్రవీణ్ నాయక్, బండారి ఐలయ్య, వేల్పుల శ్రీనివాస్, రాసమల్ల నాగేశ్వరావు, పగడాల శ్రీను, బాబా పోతుగంటి సుమన్ వీరబోయిన భూషయ్య, మధుసూదన్ రావు లడ్డు బాబు నాగేశ్వరరావు, ఏనుగుల రాకేష్, బరిగెల ఉపేందర్, బొమ్మ కంటి రాంబాబు, భూతం వెంకన్న, కార్పోతుల రామ్మూర్తి, దేవునూర్ రాము, అయినేని వెంకటేశ్వర్లు, బుర్ర శంకర్, కొండా సంతోష్, పుల్లూరి బాలరాజు, చల్లా కృష్ణ, రాందాస్, చెరుకుపల్లి గోపి, లాక్య, కొమిర సంపత్, సాకలి కృష్ణ, చిర్రా వెంకన్న, చిట్టే నాగేశ్వరరావు, మందుల గణేష్, సోమరపు రవి, కందిపాటి నాగరాజు, తుడుం రవి, పెద్ద చెరువు సమీప గ్రామాల వివిధ కులాల పెద్ద మనుషులు, అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెంటచింతలలో యువకుని మృతి హత్యా? ప్రమాదవశాత్తు జరిగినదా?.

### రెంటచింతల నివాసి మృతుని పేరు అజయ్ గా గుర్తింపు.

### మద్దినేని కొండ.... సోషల్ మీడియా యాక్టివిస్ట్.



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 9.పల్నాడు జిల్లా రెంటచింతల లో అజయ్ అను 25 సంవత్సరాల వయసు గల కుర్రవాడు స్థానిక కిరాణా షాపులో గుమస్తాగా పనిచేస్తూ ఆ షాపు యజమాని ఇంటి పైనే ఉంటున్నట్లుగా తెలియ వచ్చింది. ఏం జరిగిందో తెలియదు గానీ తెల్లవారేసరికి రోడ్డు మీద శవమై పడి వున్నాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లుగా తెలియవస్తుంది. మృతుని వివరాలు మరియు సంఘటన ఎలా జరిగిందనే వివరాలు తెలియాల్సి ఉంది..



## చౌడంపల్లిగ్రామం లో అంగరంగా వైభవంగా శ్రీ కోదండ రామాలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం

ఓడిచెరువు,జన సముద్రం న్యూస్,జనవరి 9, మండల కేంద్రంలోని అల్లాపల్లి గ్రామ పంచా యతీ పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పురోహితుల శ్రీ పంచరత్న సురేష్ శర్మ,హర్ష వర్ధన్ స్వామి,సంతోష్ స్వామి, మహేష్ స్వామి చేత హెూమాలు యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, గంగపూజ,పుణ్యహము,కలశ స్థాపన,రక్షాబంధం, వేధపా రాయణం,పున పూజ,మృత్య కాపూజలు,పంచ గవ్య, ప్రోక్షణ,ప్రాశన,శ్రీ గణపతి, హనుమ,నవగ్రహ హెూమాలు, ధ్వజస్తంభ కార్యక్రమం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులతో పండక వాతావరణం నెలకొంది. గ్రామ స్తులంతా, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాలు లో పాల్గొన్నాభక్తులకుతీర్థప్రసాదాలుఅందజేసిగ్రామప్రజలఆధ్వర్యంలోఅన్నదానం నిర్వహించారు.



## సునీల్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన బాబు

తలపుల,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 09:-తలుపుల మండలం కుర్లి పంచాయతీ సిదుగురుపల్లి గ్రామాని కి చెందిన (టీచర్) సునీల్ కుమార్ అకస్మాత్తుగా మరణించడంతో విషయం తెలుసుకున్న దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన బాబు హుటా హుటిన అక్కడి చేరుకొని పార్థు దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి ఈశ్వరయ్య,వెంకట నారాయణ,సిద్ధగూరుపల్లి (స్టోర్ డీలర్) చంద్ర,ఏవైఎఫ్ నాయకుడు వినోద్ తదితరులు నివాళులర్పించారు.



## జగిత్యాలలో ద్విచక్ర వాహనాల అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్ జిల్లా డిఎస్పి రఘు చందర్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 09, - జగిత్యాలలో ద్విచక్ర వాహనాల అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్ చేయడం జరిగిందని ఆ జిల్లా డిఎస్పి రఘు చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు కథనం ప్రకారం జగిత్యాలలో ఇటీవల ద్విచక్ర వాహనాలు దొంగలించబడుతున్నాయని సమాచారం మేరకు ఆ జిల్లా పోలీసులు నిఘా పెట్టారు. పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా బైక్ దొంగలు ఒక ముఠాగా ఏర్పడి రాత్రి వేళలో కలమడుగు నుంచి కారులో బయలుదేరి వివిధ గ్రామాలలో ఇండ్ల ముందు పార్కు చేసిన బైకులు చోరీ చేస్తున్నారు. చోరీల్లో పట్టుబడిన వారు మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. జగిత్యాల జిల్లా పోలీసులు అరెస్టు చేయబడిన వారు మంచిర్యాల జిల్లాలోని కలమడుగు గ్రామానికి చెందిన జక్కుల గోపాల్, సింగం రాజు, నేరెళ్ల నరేష్, సంపత్ కుమార్ స్వామి, బుర్ర రాజేందర్, దొంగల సభ్యులుగా గుర్తించి, వారి దగ్గర నుండి ఐదు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లు, ఒక కారు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బైక్ దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ తెలిపారు.

# మంత్రి మండిపల్లి ని కలిసిన అనంతపురం శ్రీ గంగమ్మ దేవాలయం ఈవో కె శ్రీనివాసులు

**- గంగమ్మ జాతర కు సూచనలు సలహాలు భక్తులకు ఎలాంటి ఆసౌకర్యములు కలుగకుండా సూచుకోవాలిని అదేశి0 చిన మంత్రి**



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 8

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ జాతర మార్చి 1,2 తేదీల్లో జరుగుతుంది జాతర కోసం ఆలయ కార్యనిర్వహణాధికారి కే శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా రవాణా శాఖ మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని కలిసి జాతర విషయంలో సలహాలు సూచనలు తీసుకున్నాడు మంత్రి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూసుకోవాలని ఆదేశించినట్లు తెలిసినది. లక్కిరెడ్డిపల్లి, రామాపురం చిట్లూరు , మర్రిచెట్టు దగ్గరనుంచి వచ్చేటటువంటి రోడ్డు బాగా ఉండాలని, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని సూచించాడు, నీటి సౌకర్యం, స్త్రీలకు మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని, గంగమ్మ జాతర రాయలసీమకే తలమానికి మని నాలుగు జిల్లాల నుంచి వచ్చేటటువంటి గంగమ్మ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కూడదని ఆయన ఈఓ కు, సూచించాడు, ఆలయ కార్యనిర్వహణ అధికారి మంత్రిని రామాపురం, లక్కి రెడ్డి పల్లి నుండి టెంపుల్ తరుపున ఉచితముగా ఉచిత బస్ దాతలచే ఏర్పాట్లు చేసినట్లు ఇంకా కొన్ని మీ శాఖ తరపున ఆర్టీసీ బస్సులను ఉచితముగా భక్తుల సౌకర్యార్థం జాతరకు తిప్పాలని మంత్రి గారిని కోరగా అందులకు వారు సాను కూలంగా స్పందించారని తెలిపారు.అన్ని రకముల డిపార్ట్మెంట్స్ ఆఫీసర్స్ ను కలుపుకొని విజయ వంతంగా జయ ప్రదము చేయాల ఈ. ఓ ను ఆదేశించి ఉన్నారు.ఈ కార్యక్రమంలో యనుమల మదన్ మోహన్ ఆదిమూలం రామ చంద్ర, కావలి ఆంజనేయులు, గంటా వెంకటకృష్ణ గురు స్వామి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు



# కార్యకర్తను పరామర్శించిన వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9

హసనపురం గ్రామం నెరుసుపల్లి సోమశేఖర్ రెడ్డి గారి తండ్రి స్వర్గీయులైన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలియజేసినటువంటి వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమేష్ రెడ్డి యువసేన అధ్యక్షులు కొవ్వూరి దివ్య కుమార్ రెడ్డి మరియు వైస్సార్సీపీ నాయకులు కొవ్వూరి ఈశ్వర్ రెడ్డి,నాగేందర్ రెడ్డి ,చలమారెడ్డి ,ఆంజనేయులు రెడ్డి ,రాచపల్లి ఎంపీటీసీ ఆదినారాయణ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ ప్రసన్న మృతదేహానికి నివాళులర్పించిన మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9

తాటిగుట్ల లక్ష్మీ ప్రసన్న మృతదేహానికి నివాళులర్పించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, రామాపురం మండలం చిట్లూరు గ్రామం కొండవాండ్లపల్లి కు చెందిన తాటిగుట్ల విజయ భాస్కర్ రెడ్డి సతీమణి ఏకిలపల్లి వెంకటరామిరెడ్డి కుమార్తె తాటిగుట్ల లక్ష్మీ ప్రసన్న ఇటీవల అనారోగ్యం పాలై ఆదివారం మృతి చెందడంతో కొండావాండ్లపల్లె కు వెళ్లి ఆమె మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డి బంధువులు, టిడిపి కార్యకర్తలు నాయకులు, పాల్గొన్నారు



## హిందూ సంఘాల సమావేశం

# శ్రీ అనంతపురం గంగమ్మ దేవస్థానం ఈవో కే శ్రీనివాసులుతో

అక్కిరెడ్డిపల్లి. జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9 శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర రాయలసీమకు తల మాణిక అయినటువంటి గంగమ్మ జాతర భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వస్తారు కాబట్టి ప్రతి సంవత్సరం విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్, ఆర్ఎస్ స్ కార్యకర్తలు జాతర టైంలో వాలంటరీగా పనిచేస్తుంటారు అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గంగమ్మ జాతరలో పెద్ద సంఖ్యలో వాలంటరీ వ్యవస్థగా పాల్గొని జాతర జయప్రదం చేయాలని కార్యవర్గ సమావేశం నిర్వహించి విధి విధానాలు గంగమ్మ తల్లి దేవస్థానం ఈవో గ్రేడ్ వన్ కే శ్రీనివాసులు తో చర్చించడం జరిగింది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు ఈవో గారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిజెపి మండలాధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు. వీరారెడ్డి, సహదేవ రెడ్డి అయోధ్య పురం లక్ష్మీదేవి దశరథ వేణుగోపాల్ జయసింహ మహేష్ గంట వెంకటకృష్ణ విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు యనమల విశ్వనాథ్ తదితర హిందూ సంఘాలు పాల్గొన్నారు

# బి. శ్రీను నాయక్ కు ఘన సన్మానం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 9, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట.తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తృతీయ వార్షికోత్సవం విజయవాడ లోని ఠాగూర్ గ్రంథాలయంలో ఈ నెల 7వతేదీన ఘనంగా ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయి నూతన కమిటి ఎన్నిక జరిగింది. దానిలో భాగంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గా పని చేస్తున్న బి. శ్రీను నాయక్ ను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తీసుకోవటం జరిగింది.ఈ మేరకు పట్టణంలోని ఎన్నార్టీ రోడ్లో గల అమృత పంజాబీ ఫ్యామిలీ దాబా లో తెలుగు సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆదివారం బి.శ్రీను నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కష్టపడితే ప్రతిఫలం వచ్చిది అనే దానికి శ్రీనునాయక్ యే ప్రధాన ఉదాహరణ అన్నారు. సమర్థవంతంగా ప్రజా సమస్యలపై పత్రికా రూపేణ,పోరాట రూపంలో ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లే వ్యక్తి అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయక్ మాట్లాడుతూ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగా నాయకులు 2022లో రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు. నాడు ఈ యూనియన్ ఎక్కడ ఉందని చెప్పిన



ప్రతి ఒక్కరికి ఈ నూతన సంవత్సరం 2025లో మేము వేసిన క్యాలెండర్ నిదర్శనం అన్నారు. మరింత బలోపేతంగా యూనియన్ ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఎవరు చేయలేని పని తమ యూనియన్ ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు. విమర్శకు. ప్రతి విమర్శ తప్పకుండా ఉంటుందని హెచ్చరించారు. మేడవరపు రంగనాయకులకు, రాష్ట్ర ,జిల్లా పేట, కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట తెలుగు సంఘం జర్నలిస్టుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, బాపూజీ వృద్ధాశ్రమం కార్యదర్శి మురికిపూడి ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నేతలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కుంభం కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.09)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాదులోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,నాయకులు బింగి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





# సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

## - కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.09)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:-వరంగల్,ఖమ్మం,,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈనెల 10వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదివారం రోజున తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలందరూ గమనించి సహకరించాలని,పిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.





# అనంతపురం గంగమ్మ జాతరలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, ఫిబ్రవరి 9:-లిజనసముద్రం

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారంచిన్న మండెం మండలం చాకిబండ గ్రామం అంపబతునివారిపల్లెలోని అనంతపురం గంగమ్మ జాతరలో పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాన్ని విఆర్ఓ మంత్రి శ్రీనివాసులు, ఆయన బావ మరదలు గణామతి రాధా, గణామతి సుబ్బరాయుడు, ఏర్పాటు చేసిన విందులో పాల్గొని, మంత్రి శ్రీనివాసులు ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులందరినీ పలకరించి గంగమ్మ తల్లి ఆశీస్సులు మీకు ఉండాలని తెలియజేశారు సంవత్సరం గంగమ్మ జాతరను జరపడం చాలా మంచి కార్యక్రమం అని ఆ గంగమ్మ ఎల్లవేళలా మీకు తోడు ఉంటుందని చెప్పాడు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, గంగమ్మ తల్లి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కన్న తండ్రే కాలయముడయ్యాడు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.09)

జనసముద్రం న్యూస్ చౌటుప్పల్ మండలం ఆరెగూడెంలో దారుణం చోటుచేసుకుంది.కన్న తండ్రే కాలయముడయ్యాడు.తొమ్మిదవ తరగతి చదువుతున్న కట్ట భాను (14) శనివారం రోజున రాత్రి ఫేర్వెల్ పార్టీ కావడంతో ఇంటికి లేటుగా వచ్చాడు.కోపంతో భాను తండ్రి బాలుడిని విచక్షణ రహితంగా కొట్టాడు.దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన భానుని కుటుంబ సభ్యులు చౌటుప్పల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా,అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు.మృతదేహాన్ని కుటుంబీకులు పోస్టుమార్టం లేకుండా గ్రామానికి తీసుకువెళ్లి ఖననం చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఖననాన్ని అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు మృతుడి కుటుంబీకులకు మధ్య వాగ్వివాదం జరిగింది.మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.



# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.09)జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:- వరంగల్ సభలో రెడ్డి నేతలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున మల్లన్న దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.వ్యతిరేక నినాదాలు చేశారు.వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు రామస్వామి చంద్రశేఖర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నోముల నాగిరెడ్డి ,ఏనుగు సంజీవరెడ్డి,సహాయ కార్యదర్శి కొమురెల్లి శేఖర్ రెడ్డి,కోశాధికారి కేసారం కొండల్ రెడ్డి తో పాటు భూపాల్ రెడ్డి,మల్ రెడ్డి,పాండు రెడ్డి,కిషన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,పలువురు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మికుల మద్యం షాపుల డ్రా వాయిదా పడినట్లుగుడివాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ పి వెంకట రమణ తెలిపారు.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.09.

రేపు (10.02.2025) మచిలీపట్నం నగరంలోని కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణం లో జరగవలసిన కల్లుగీత కార్మికుల మద్యం షాపుల డ్రా వాయిదా పడినట్లు గుడివాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ పి వెంకట రమణ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నుండి అనుమతి లభించిన తరువాత డ్రా తేదీని ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ విషయం కల్లుగీత కార్మికులు గమనించాలని సూచించారు. ఉన్నతాధికారులు ప్రకటించే తదుపరి తేదీలను అనుసరించి డ్రా కొనసాగుతుందన్నారు.



## నీటి ఎద్దడి లేకుండా చర్యలు:

జన సముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 9: భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా క్లోరినేషన్ గురించి ఆదివారం రోజున ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమౌళి క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ఆర్డబ్ల్యూఎస్ఏఈ రాజమౌళి మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించాలని వేసవికాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని లీకేజీలను అరికట్టాలని గ్రామపంచాయతీ అధికారులకు సూచించారు, వాటికి సంబంధించిన ఏదు రిజిస్టర్ లను పరిశీలించారు, వారి వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు

## ఢిల్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బిజెపి కి హృదయపూర్వక శుభాకాంక్షలు : గంధం



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 9, వెల్దుర్తి.గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విశ్వాసం మరో మారు రుజువు అయింది అని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఈసందర్భంగా ఢిల్లీ ఎన్నికల్లో 12ఏళ్ళ పాటు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నీ ఓడించి, ఘన విజయం సాధించిన బీజేపీ పార్టీకి వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య తన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మూడవసారి ఏకగ్రీవంగా బంజారా సంఘం మండల అధ్యక్షుడు నందు నాయక్



జనసముద్రం న్యూస్ జన్నారం మండలం ఫిబ్రవరి 9 ఆదివారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని బంజారా సంఘం ఆధ్వర్యంలో మూడోసారి జన్నారం మండల అధ్యక్ష పదవిని హ్యాట్రిక్ తో కైవసం చేసుకున్న లాకవత్ నంద నాయక్ చింతగూడ వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపిన బంజారా సంఘం జన్నారం మండల నాయకులు నందు నాయక్ మాట్లాడుతూ జన్నారం మండలంలోని బంజారా జాతిని అన్ని విధాలుగా అభివృద్ధి కి తోడ్పడి సంఘానికి ఎల్లవేళలా అండగా ఉంది వారికి వచ్చిన సమస్యలను తీర్చుతూ జన్నారం మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో బంజారా జాతికి ఎల్లవేళలా రుణపడి ఉండి అభివృద్ధి పథంలో నడిపిస్తానని వారు హామీ ఇచ్చారు

## నారాయణఖేడ్ ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా జరుపుల లక్ష్మి



జనసముద్రం ఫిబ్రవరి 09: డిండి :-నల్లగొండ జిల్లా డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీ-తిరుపతి ని నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైనట్లు ఆమె ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కరీంనగర్, ఆదిలాబాద్,నిజామాబాద్ మెదక్,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి,రాష్ట్ర ఇంచార్జ్ సురభి, ఖలీల్ మరియు దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ టీచర్ మృతి



కొడంగల్ మండల్ ఫిబ్రవరి 9 జనసముద్రం న్యూస్.

కొడంగల్ మండల కేంద్రంలో పర్సాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త తన ఉపాధ్యాయ వృత్తిలో నిస్వార్థంగా పనిచేసే అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దిన గొప్ప మానవతావాది, నిస్వార్థపరుడు, పాఠశాలను,సమాజంను తన నిత్య జీవితంలో సమభాగంగా పనిచేసి సమాజంలో మానసిక రోగులను, పిచ్చివాళ్లను, అనాధలను, విద్యార్థులను చేరదీసి ఎంతోమందికి సేవలందించిన బస్తా మొగులయ్య సార్ గారి పార్థివదేహానికి పూల మాలలతో నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షులు యు. రమేష్ బాబు,పట్టణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, కే ఎన్ పి ఎస్ నాయకులు ఎరన్ పల్లి వెంకటయ్య,అశోక్ కుమార్, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చొప్పదండి టౌన్ (జనసముద్రం న్యూస్):చొప్పదండి జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ 2003 %-2004 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ వారు 21సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ చొప్పదండి పట్టణంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమంనకు పూర్వ ఉపాధ్యాయులు మరియు విద్యార్థి బృందం హాజరై ఒకరికి ఒకరు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసుకొని వారి విద్యాభ్యాస సమయంలో గత కాలం జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు మరియు ఉపాధ్యాయులతో కలిసి ఆనందం వ్యక్తం చేస్తూ కబుర్లు చెప్పుకుంటూ ప్రోగ్రామ్ ను ఎంజాయ్ చేసారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు విందులో పాల్గొన్నారు.

# అడ్మినిస్ట్రేషన్ చేయలేని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ లను బదిలీ చేయాలి

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా స్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరిన

బోడ రమేష్ నాయక్లి

లంబాడి హక్కుల పోరాట సమితిజిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్



మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 9 మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల లోని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ నివాసంలో కలిసి మహబూబాబాద్ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ లు విఫలమవుతున్నారని అడ్మినిస్ట్రేషన్ చేయలేకపోతున్నందుకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ లను వెంటనే బదిలీ చేయాలని కోరుతూ వినతి పత్రం అందించిన అనంతరం ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ జిల్లాలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలకు చెందిన ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ లు విఫలం అయ్యారని కోరారు. ఈ గిరిజన జిల్లాలో ప్రజలకు, యువతకు ఆదర్శంగా నిలవాల్సిన కలెక్టర్లు మహబూబాబాద్ జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ చేయలేకపోతున్నారు. ఏ ఒక్క ఫైళ్ళు ముందుకు కదలడం లేదు. నిరుపేద ప్రజల భూములు కబ్జాకు గురవుతున్న, అగ్ర కులానికి చెందిన వారు భూ కబ్జాలకు పాల్పడుతున్న ఆ సమస్యలను పరిష్కారానికి నిరుపేద ప్రజలు కలెక్టర్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కూడా ఫలితం లేదు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న కూడా పట్టించుకోవడం లేదు. గిరిజన జిల్లాలో భూకబ్జాదారులుఅక్రమ నిర్మాణాలు, అక్రమ లేఅవుట్ లు చేపడుతున్న కూడా పట్టించుకోవడం లేదు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా పాస్బుక్కుల విషయంలో అవకతవకలు జరిగిన కూడా సమస్యను పరిష్కరించడంలో విఫలమగుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలు మరియు ఆశ్రమ పాఠశాలలో తరచు అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్న కూడా నిర్లక్ష్యం వహిస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ 80 కుటుంబాల రైతుల యొక్క ప్రధాన సమస్య అయిన దాదాపు 200 ఎకరాల భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించడంలో విఫలమయ్యారు. ఏజెన్సీ మండలాలలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా, గిరిజనులను అన్యాయాలకు గురిచేస్తూ గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు, అక్రమ వెంచర్లు చేస్తున్న కూడా పట్టించుకోవడం లేదు. నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాలలో అవుట్సోర్సింగ్ పద్ధతిన దాదాపు 70 కు పైగా ఉద్యోగాలు దాదాపు సంవత్సరం కావస్తున్న కూడా అట్టి ఉద్యోగాలకు భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నాడు. ప్రభుత్వ భూములను వాటి సర్వే నెంబర్లు మార్చుకుని పట్టా నెంబర్లతోని కాగితాలు సృష్టించుకుని కబ్జాలకు పాల్పడుతున్న కూడా పట్టించుకోవడం లేదు. చెరువులను మరియు చెరువు శిఖాలను కబ్జా చేస్తున్న కూడా పట్టించుకోవడం లేదు. పై సమస్యల విషయంలో ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్ కు విన్నవించిన కూడా సమస్యలు పరిష్కారం కావడం లేదు. మహబూబాబాద్ సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులు, క్రింది స్థాయి ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తున్న కూడా మరియు సమయ పాలన పాటించకుండా మధ్యాహ్నం 12 గంటలకు వచ్చే ట్రైన్ కు రావడం మరల సాయంత్రం 4 గంటలకు వెళ్లే ట్రైన్ కు వెళ్లడం వంటి సంఘటనలు కలెక్టర్ కళ్ళ ముందు జరుగుతున్న కూడా ఆ ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం లేదు. కనీసం పట్టించుకోవడం లేదు. మానుకోట గిరిజన జిల్లాలో సమస్యలు ఏమాత్రం పరిష్కరించబడటం లేదు. ప్రతి సోమవారం కలెక్టర్ సమీకృత కార్యాలయంలో నిర్వహించబడే గ్రీవెన్స్ లో ఎంతో దూరం నుండి, ఎంతో ఆశ తోటి, ఎంతోమంది తమ సమస్యలు కలెక్టర్ గ్రీవెన్స్ లో పరిష్కరించబడతాయని నమ్మకంతో గ్రీవెన్స్ లో పాల్గొని దరఖాస్తులు పెట్టుకుంటే. ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించబడదు. గ్రీవెన్స్ కార్యాలయం నిండా దాదాపు 100 మంది జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారు. వారికి ఆ గ్రీవెన్స్ ఒక టైం పాస్. గ్రీవెన్స్ తర్వాత మధ్యాహ్నం ఆ జిల్లా స్థాయి అధికారులు తమ సొంత పనులకు వెళ్లి పోతారు. కానీ సమస్యల పరిష్కారం గురించి పట్టించుకోరు. ఆరోజు వాళ్లకు ఇచ్చే జీతం దండగ. ఆరోజు గ్రీవెన్స్ డే కాదు. టైం వేస్ట్ డే. అది ప్రభుత్వానికి భారం. నెలల తరబడి గ్రీవెన్స్ పేరుతో కలెక్టర్ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు ప్రదక్షిణలు చేసిన కూడా తమ సమస్యలు పరిష్కరించబడవు. ఈ విధంగా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా స్థాయి అధికారులపై చర్యలు తీసుకొని మరియు బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న, అడ్మినిస్ట్రేషన్ చేయలేని జిల్లా కలెక్టర్ లను వెంటనే బదిలీ చేయాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని లంబాడి హక్కుల పోరాట సమితి మానుకోట జిల్లా కమిటీ తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ అధ్యక్షుడు ధారావత్ హాతిరాం నాయక్, మూడు వీరన్న, శంకర్, చంద్రు, దేనియా, చందు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడి హక్కులు సాధించిన మహనీయుడు అంబేద్కర్

### - ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రష్ యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.09)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-ఈ దేశాభివృద్ధికి కొలమానం అంబేద్కర్ అలోచన విధానమేనని అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితానికి త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ అన్నారు.ఆదివారం రోజున ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ అశయ సాధన సమితి అంబేద్కర్ జ్ఞాన మాల 200 వారానికి చేరిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ అలోచన విధానమే ఈ దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,డిఐసిసిఐ ఫౌండర్ నర్రా రవికుమార్,సింగల్ విండో ఛైర్మెన్ సింగిరెడ్డి రామ్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాస్,అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి ఈరీటం శ్రీనివాస,ముల్లి జంగయ్య యాదవ్,డాక్టర్ మీసాల మల్లేష్,మీశాల అరుణ్ కుమార్,నత్తి మైసయ్య,పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జియాపల్లి సంగీతం బద్రి,బర్ల రాధా కృష్ణ,మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్,ఉల్లి ఆంజనేయులు,ఘట్కేసర్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,కడపోల్ల మల్లేష్,కడప ఈశ్వర్,మోత్కుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల సంబరాలు:

జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 9: ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించినందుకు జైపూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు అభివృద్ధి చేసే భాజపా ప్రభుత్వాన్ని ఓటు వేసి గెలిపించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు రానున్న రోజులలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు, జైపూర్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ మాట్లాడుతూ ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అధికారం లో రావడానికి కృషిచేసిన నాయకులు కార్యకర్తలకు అభినందనలు తెలుపుతున్నట్టు రాబోయే రోజుల్లో తెలంగాణలో కార్యకర్తలం నాయకులం సమిష్టిగా పనిచేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళ్తామన్నారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వేముల రమేష్ గౌడ్, రాజు, పల్లికొండ వెంకటేష్, సాయి, ఎమ్మార్పీఎస్ నాయకులు రామగిరి రాము మాదిగ పాల్గొన్నారు



## ఉద్ద నాయక్ తండా లో జాదవ్ కమలబాయి తేర్వి పెద్దకర్మ

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9అన్ని జన్మలలో మానవజన్మ ఎంతో ఉత్తమమైనదని, ఈ జన్మలో మన కుటుంబ, దాంపత్య జీవితానికి సమయం ఇస్తూ, సామాజికంగా అందరితో కలిసిమెలిసి జీవించాలని, లంబాడి జేఏసీ అదిలాబాద్ ఉమ్మడి జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ నాయక్ అడ్వకేట్,నేతవత్ రాందాస్ నాయక్ బానోత్ రామారావు, ఉపాధ్యక్షులు రాథోడ్ శేషారావు,నాయక్ అభిప్రాయపడ్డారు. ఆదివారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఏందా ఉదా నాయక్ తండాలో జాదవ్ కమల బాయి స్వర్గస్తులు కాగా, వారి పెద్దకర్మ (తెరివి) కార్యక్రమము జరగగా, వారు హాజరై కమలా బాయ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటిస్తూ,. వీరి కుటుంబము స్వర్గీయ డాక్టర్ నూర్ సింగ్ కూడా సామాజిక సేవ చేస్తూ, సమాజానికి ఉపయోగపడ్డారని, వారి సతీమణి కమలా బాయి కూడా మరణించడం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మనో ధైర్యంతో ఉండాలని, శ్రద్ధాంజలి ఘటిస్తూ పేర్కొన్నారు. కార్యక్రమంలో జాదవ్ అశోక్ కుమార్ ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి, జితేందర్ జాదవ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేత





యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.09)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం పడమటి సోమారం శ్రీ లింగ బసవేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణమునకు తనవంతు సహకారం అందించాలని శారాసిపెట గ్రామస్తులు ఆలేరు యాదాద్రి భువనగిరి ( గిరి లత అంజనేయులు) రూ.52116/-లు మరియు పడమటి సొమారం గ్రామం నివాసి సంగం గిత ఉమెష్ రూ.11116/-లు విరాళాలు దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్యకి దెవాలయం ప్రాంగణంలో అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆల్వా రామకృష్ణారెడ్డి,ధర్మకర్తలు ఆలెటి బలరాం,ఆల్వా గొపాల్ రెడ్డి,నడికుడి వెంకటెశ్,వంటల శ్రీ శైలం,కొమ్మగొని బాస్కర్ మరియు దేవాలయ మాజీ చైర్మన్ యర్రబొతు శ్రీనివాసరావు,మాజీ వార్డు సభ్యులు కుంభం సుభాష్ గౌడ్,నాయకులు తంతరపల్లి ప్రదిప్ గౌడ్,ఆల్వా బలవంత్ రెడ్డి,బద్దం అంజయ్య,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సందిగారి చందు,గండు రాజు,బొమ్మగొని విజయ్ గౌడ్,ఏర్పుల పరమేష్,పూజారులు జర్పుల రాంసింగ్,జర్పుల పుణ్యసింగ్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యానికి డబ్బులు ఇవ్వలేదని తండ్రిని హతమార్చిన తనయుడు

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి దొనకొండ మండలం ఇళ్ల చెరువు గ్రామంలో ఎస్సీ పాలానికి చెందిన యేసయ్యను తనయుడు మరియదాసు మద్యానికి బానిసై మద్యానికి డబ్బులు ఇవ్వలేదని రంపంతో ముఖాన్ని చిక్కేసి గొంతు కోయడం జరిగింది. గ్రామస్తుల వివరాల మేరకు గత రెండు రోజుల నుండి మద్యం సేవించి మత్తుగా ఉన్నాడంటూ తదుపరి మద్యం సేవించేందుకు డబ్బులు తండ్రి ని అడిగితే ఇవ్వలేదని కోపంతో చెట్లను కత్తిరించు రంపం తో పలు రకాలుగా గాయపరచడం జరిగింది. తక్షణమే అతను మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కొండయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన ఇళ్ళ చెరువు ఎస్సి పాలెం లో రాత్రి ఒంటిగంట సమయంలో జరిగిందని పోలీసులు ప్రాథమిక సర్వేలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సీఐ అస్సాన్. దొనకొండ ఇన్చార్జి ఎస్ఐ శివ. డి.ఎస్.పి లక్ష్మీనారాయణ. పోలీస్ శాఖ సిబ్బంది ముద్దాయిని కష్టడీలోకి తీసుకోవడం జరిగింది

# కాంగ్రెస్ ఏమి చేసింది అనే అజ్ఞానులకు అంకితం

**కాంగ్రెస్ పార్టీ సంస్థలను ఏర్పాటు చేసింది కానీ ఎన్నడు సంస్థలను అమ్ముకోవాలని చూడలే**

**ఏనాడు పేదల పొట్ట కొట్టలేదు**

**జన్నారం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయిని రాయమల్లు**



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 09మొన్న ఏదో సమావేశంలో మానప్రధాని మాట్లాడుతూ అరవై ఏళ్లలో కాంగ్రెస్ ఏమి చేసింది అంటూ నిలదీయడం చూసి ఆశ్చర్యపోయాను. జనాన్ని ఇంత సులభంగా మాటల గారడీతో మోసంచేయ్యడం ఒక్క మన ప్రధానికి మాత్రమే సాధ్యమేమో? ప్రధాని నాకన్నా పుష్కరం పెద్దవారు. నాకే కాంగ్రెస్ ఈ దేశానికి ఏమి చేసిందో ఎంతో కొంత తెలుసు. మరి ప్రధానికి తెలియదంటే కచ్చితంగా మనం ఆయన విజ్ఞతను ప్రశ్నించాల్సిందే. సరే, అదంతా నాకెందుకు లెండి. నాకు తెలిసిందేదో చెప్పాలని ఉంది. మనదేశానికి స్వతంత్రం రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ. దాదాపు వంద సంవత్సరాలపాటు పోరాటానికి నాయకత్వం వహించింది, త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీయే. ఈ దేశంలో ప్రతి నీటిప్రాజెక్ట్ కాంగ్రెస్ నిర్మించిందే.ఈ దేశంలో అన్ని విమానాశ్రయాలు కాంగ్రెస్ పార్టీ పుణ్యమే. ఈ దేశంలో ఆహారవిప్లవాన్ని సృష్టించింది కాంగ్రెస్ పార్టీయే.ఈ దేశంలో బ్యాంకుల సేవలను సామాన్యుల ముంగిటికి తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే.పాకిస్తాన్ పీచాన్ని అణచివేసి దేశాన్ని చీల్చి ప్రపంచపటంలో మరొక కొత్త దేశాన్ని సృష్టించింది కాంగ్రెస్ పార్టీయే.భూసంస్కరణలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే.పేదవాడికి భూములు పంచింది కాంగ్రెస్ పార్టీయే.సైన్స్ రంగంలో విప్లవాలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే. పరిశోధనాసంస్థలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీయే.సంస్థలను ఏర్పాటు చెయ్యడమే తప్ప అమ్మడం అన్నది ఏనాడూ కాంగ్రెస్ చెయ్యలేదు. ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు ద్వారా లక్షల కోట్ల సంపదను సృష్టించింది కాంగ్రెస్ పార్టీయే. పరిశోధనా రంగంలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సంస్థల పుణ్యమా అని ఇవాళ అంతరిక్షంలో భారతదేశ పతాకాలు సగర్వంగా ఎగురుతున్నాయి. ఏనాడూ పేదల పొట్టను కొట్టలేదు కాంగ్రెస్ పార్టీ. మనదేశానికి స్వతంత్రం రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ. దాదాపు వంద సంవత్సరాలపాటు పోరాటానికి నాయకత్వం వహించింది, త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీయే. ఈ దేశంలో ప్రతి నీటిప్రాజెక్ట్ కాంగ్రెస్ నిర్మించిందే.ఈ దేశంలో అన్ని విమానాశ్రయాలు కాంగ్రెస్ పార్టీ పుణ్యమే. ఈ దేశంలో ఆహారవిప్లవాన్ని సృష్టించింది కాంగ్రెస్ పార్టీయే.పాకిస్తాన్ పీచాన్ని అణచివేసి దేశాన్ని చీల్చి ప్రపంచపటంలో మరొక కొత్త దేశాన్ని సృష్టించింది కాంగ్రెస్ పార్టీయే.భూసంస్కరణలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే.పేదవాడికి భూములు పంచింది కాంగ్రెస్ పార్టీయే.సైన్స్ రంగంలో విప్లవాలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే. పరిశోధనాసంస్థలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీయే.సంస్థలను ఏర్పాటు చెయ్యడమే తప్ప అమ్మడం అన్నది ఏనాడూ కాంగ్రెస్ చెయ్యలేదు. ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు ద్వారా లక్షల కోట్ల సంపదను సృష్టించింది కాంగ్రెస్ పార్టీయే. పరిశోధనా రంగంలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సంస్థల పుణ్యమా అని ఇవాళ అంతరిక్షంలో భారతదేశ పతాకాలు సగర్వంగా ఎగురుతున్నాయి. ఏనాడూ పేదల పొట్టను కొట్టలేదు కాంగ్రెస్ పార్టీ. వందలాది ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీయే.దేశంలో నలుమూలలా రైల్వే లైన్లను నిర్మించింది కాంగ్రెస్ పార్టీయే.కోట్లాదిమందికి శాశ్వత ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే. ఇవాళ అరవై ఏళ్ళు నిండి రిటైర్ అయినవారు సగం జీతాన్ని పెన్షన్ గా అందుకుంటూ మరణించేంతవరకూ దర్జాగా జీవిస్తున్నారంటే అది కాంగ్రెస్ పుణ్యమే.ఈ దేశానికి పదునాలుగు లక్షల బలమైన సైన్యాన్ని నిర్మించింది కాంగ్రెస్ పార్టీయే. ఈ దేశంలో పేదవాడికి ఆహారభద్రతను కల్పించింది కాంగ్రెస్ పార్టీయే. ఆర్ధిక సంస్కరణలతో దేశాన్ని దివాళా దశనుంచి ప్రగతిపథం వైపు తీసుకెళ్లింది కాంగ్రెస్ పార్టీయే. రాజభరణాలను రద్దు చేసింది కాంగ్రెస్ పార్టీయే. పంచవర్ష ప్రణాళికలు, ఆరు సూత్రాల పథకాలతో పేదల స్థితిగతులు మార్చినది కాంగ్రెస్ పార్టీయే. చైనాతో రెండుసార్లు, పాకిస్తాన్ తో ఒకసారి యుద్ధం జరిగినా అతి స్వల్పకాలంలో దేశం కోలుకున్నదంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీయే. మొట్టమొదటిసారిగా అణుపరీక్షలు నిర్వహించి అమెరికా, చైనా, రష్యాల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది కాంగ్రెస్ పార్టీయే. అంగరక్షకుల తుపాకీ గుళ్లకు బలైపోయింది కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రే .శ్రీలంకలో శాంతి సాధించడానికి చేసిన ప్రయత్నాల్లో ఉగ్రవాదుల బాంబుదాడికి ప్రాణాలు అర్పించింది కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రే.ఉచిత విద్యుత్ ను మొదటిసారిగా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే.చివరకు తమ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర మీద సబ్సిడీని తామే భరించిన మొదటి పార్టీ కూడా కాంగ్రెస్. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన తొలి ముఖ్యమంత్రి కూడా కాంగ్రెస్ పార్టీ వాడే. ఒకటి కాదు రెండు కాదు కాంగ్రెస్ ఏమి చేసిందో చెప్పడానికి వందలకొద్దీ ఉన్నాయి. ఇవాళ మోడీ ఎదురుగా కూర్చుని మాట్లాడగలిగే దమ్మున్న మంత్రి ఎవరైనా బీజేపీలో ఉన్నారా? మోడీ అభిప్రాయం తప్పు అని చెప్పగలిగే ధీరుడు ఒక్కరైనా ఉన్నారా? ఇంత నియంతృత్వం గత యాభై ఏళ్లలో మనం ఎన్నడూ చూసి ఉండలేదు.అసలు గత పదకొండేళ్లలో బీజేపీ ప్రజలకు పనికొచ్చే పని ఏమి చేసిందో ఒకటి రెండైనా ఎవరైనా చెబితే విని సంతోషిస్తాను.మీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని రాయమల్లుగౌడ్ బాదంపల్లి



# ఈనెల 12న గోండిధర్మ గురు హిరాసుక జయంతిని జయప్రదం చేయండి

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 09.

ఉట్నూరు మండలంలోని పాత ఉట్నూర్ గ్రామంలో ఆదివాసి ప్రధాన్ సమాజ్ భవన్ లో ఈనెల 12న గోండి ధర్మ గురు హిరాసుక జయంతిని జయప్రదం చేయాలని ఆదివాసీ ప్రధాన్ సమాజ్ నాయకులు మండలంలోని పాత ఉట్నూర్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ ప్రధాన్ సమాజ్ మండల అధ్యక్షులు కనక సంతోష్ కార్యదర్శి సోయం రాందాస్ మీడియా సమావేశంలో తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ ప్రధాన్ సమాజ్ కు చెందిన మేధావులు ఉద్యోగులు నిరుద్యోగులు, రాయి సెంటర్ మేడిలు పటేళ్లు ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రధాన్ సమాజ్ గౌరవ అధ్యక్షులు మడవి దత్తు కోశాధికారి పుర్క గజానంద్. సంయుక్త కార్యదర్శి మాడవి బాలాజీ. ఆత్రం వెంకటేష్. ప్రచార కార్యదర్శి మారుతి. గేడం నిరంజన్. ఆత్రం లక్ష్మణ్. ఆత్రం నారాయణ. టెకం హరిప్రసాద్. మేస్రాం రజనీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

# పన్ను ఆదా చేసుకునే 7 ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్

%ఋఇ ాఋఇఅఅస్త్ర ాఎష్ట్రవఎవ%: తమకు పన్ను మినహాయింపు ఇచ్చే ఆప్షన్ల గురించి చూస్తుంటారు. ఇక్కడ పన్ను ఆదా చేసుకునే కొన్ని ముఖ్యమైన పథకాల గురించి తెలుసుకుందాం. వీటిలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు పన్ను ఆదా చేసుకోవచ్చు. అలాగే మంచి రాబడిని కూడా పొందవచ్చు..2024-25 ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 2 నెలల కన్నా తక్కువ సమయం మాత్రమే ఉంది. అటువంటి పరిస్థితిలో తమ పన్నులను తగ్గించుకోవాలనుకునే వారికి సరైన పెట్టుబడి పెట్టడానికి ఎక్కువ సమయం లేదు. చాలా మంది తమకు పన్ను మినహాయింపు ఇచ్చే ఆప్షన్ల గురించి చూస్తుంటారు. ఇక్కడ పన్ను ఆదా చేసుకునే కొన్ని ముఖ్యమైన పథకాల గురించి తెలుసుకుందాం. వీటిలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు పన్ను ఆదా చేసుకోవచ్చు. అలాగే మంచి రాబడిని కూడా పొందవచ్చు.1. ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ఙూూూ% ఫండ్ ఒక గొప్ప పన్ను ఆదా ఎంపిక. దీనిలో ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 కింద రూ. 1.5 లక్షల వరకు మినహాయింపు లభిస్తుంది. మీరు దీనిలో కనీసం రూ. 500 తో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. దీని లాక్-ఇన్ వ్యవధి కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే. ఇది ఇతర పన్ను ఆదా ఎంపికలతో పోలిస్తే అతి తక్కువ.

# కలిసుంటేే ఆనందం - ఆధిపత్యంతో అంతరాలు

**- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

**- స్మార్ట్ వర్క్ తో టీమ్ నిర్మించుకోవాలి**

**- డబ్బు కంటే ఆశయమే ఐక్యతను పెంచుతుంది**

**- వినిమయదారీ విపరీతానికి చెక్ చెప్పాలి**



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, ఆదివారం, ఫిబ్రవరి 9 : మానవ సమాజాన్ని చీల్చుతున్న ఏ ఆధిపత్యానికైనా ఐకమత్యంతో చెక్ చెప్పొచ్చని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన టీమ్ బిల్డింగ్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా కొండలరావు మాట్లాడుతూ డబ్బు జబ్బు, ఇతర ఆధిపత్యధోరణులు, అంతరాలను పెంచే సామాజిక ధోరణులు, ఆచారాలను వదిలించుకుంటేనే మనిషి ఋషిగా మారతాడన్నారు. తేలిక కాకున్నా ఇది అసాధ్యం మాత్రం కాదన్నారు. కలిసి శ్రమించే సంస్కృతి ఉన్నపుడే అసలైన ఆనందం విలువ తెలుస్తుందన్నారు. ప్రస్తుతం సమాజంలో ఓటుతో సహా ప్రతిదీ సరుకుగా మారిందన్నారు. పెట్టుబడి ప్రతి నట్టింట్లో విలయ తాండవం చేస్తోందన్నారు. అవసరం కోసం ఉత్పత్తి కాకుండా అమ్మకం కోసం ఉత్పత్తి చేసే సమాజం ఉండడమే దీనికి కారణం అన్నారు. సామాజిక అవసరాలను సమానంగా అందించగలిగే ఉత్పత్తి విధానం ఉన్నపుడు మాత్రమే వినిమయ సంస్కృతికి చెక్ చెప్పొచ్చని తెలిపారు. అప్పుడు మాత్రమే డబ్బుకు కాకుండా మనిషికి అసలైన విలువ పెరుగుతుందన్నారు. ఏ మనిషికి ఎప్పటికీ అన్ని విషయాలు తెలిసే అవకాశం ఉండదన్నారు. పరస్పర సహకారం లేకుండా మానవ మనుగడ, సమాజ పురోగతి సాధ్యం కాదన్నారు. ప్రతి వ్యక్తి తాను నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి జీవితాంతం కృషి చేయాలని సూచించారు. తనతో పాటు తన టీమ్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆశయం కోసం పని చేసే టీమ్ నిరంతరం తమ పని విధానాన్ని సమీక్షించుకోవాలన్నారు. టీమ్ అంటే పదవులకోసం, సంపాదన కోసం, అధికారం కోసం ముఠా కట్టడం కాకూడదని చెప్పారు. ఆశయం కోసం పని చేసే ఉన్నత విలువలు జీవితాంతం పెంచుకునే వారి సమూహం అన్నారు. ఈ సెమినార్ లో సిపిఎం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, అప్పాచారి, చలమల అజయ్ కుమార్, హరికిషన్ రావు, రచ్చా శివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చు కొంచెం.. సంబరాలు ఘనం..

# వాలెంటైన్స్ డే వేడుకలకు అదిరే ఆఫర్లు..

ప్రేమికుల దినోత్సవాన్ని కొత్తగా, ప్రత్యేకంగా, వినూత్నంగా జరుపుకోవడానికి ప్రేమికులు ఎంతో ప్రాధాన్యమిస్తారు. సంబరాలు విభిన్నంగా ఉండాలని ప్రణాళికలు వేసుకుంటారు. రొమాంటిక్ డిన్నర్ అయినా, విహార యాత్ర అయినా, షాపింగ్ చేసినా.. వాలెంటెన్స్ డేని చిరస్థాయిగా మదిలో నిలుపుకోవాలని కోరుకుంటారు. అయితే ఇవన్నీ ఖర్చుతో కూడుకున్నవే. అయితే బ్యాంకు ఆఫ్ బరోడా కస్టమర్లను ఆక్టుకునేందుకు ప్రత్యేకంగా వ్యాలెంటైన్స్ డే ఆఫర్లను ప్రకటించింది.ప్రముఖ బ్యాంకు అయిన బ్యాంకు ఆఫ్ బరోడా వ్యాలెంటైన్స్ డేకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ముఖ్యంగా యువతను ఆకట్టుకోవడమే లక్ష్యంగా తన కార్డులపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తుంది. బ్యాంకు ఆఫ్ బరోడాకు సంబంధించిన బీఓబీ కార్డులపై ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. టిని ఉపయోగించడం ద్వారా వాలెంటైన్స్ డేని ఉత్సాహంగా జరుపుకోవడంతో పాటు డబ్బులను ఆదా చేసుకోవచ్చు. ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన్ బ్యాంక్ ఆఫ్ బరోడా కు చెందిన బీఓబీ కార్డు అనేక ఆఫర్లను తీసుకువచ్చింది. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా వివిధ వస్తువుల కోనుగోలు, సేవల వినియోగంపై తగ్గింపులు అందజేసింది. అమెజాన్, మైంట్రా, ఫ్లిప్ కార్ట్, గోయిబిబో, జోమాటో, పీవీఆర్ ఐమాక్స్ ఇలా.. అనేక వాటిపై డబ్బులను ఆదా చేసుకోవచ్చు. ప్రేమికులందరూ ఉత్సాహంగా తక్కువ ఖర్చుతో సంబరాలు చేసుకోవచ్చు.




బ్లింకిట్‌బ్లింకిట్ లో వెయ్యి రూపాయల కంటే ఎక్కువ చేసిన ఆర్డర్లపై పది శాతం తగ్గింపు పొందవచ్చు. కార్డుకు గరిష్టంగా రూ.300 అందిస్తారు. బీవోబీసీసీ300 అనే కోడ్ ను ఉపయోగించి ఈ ఆఫర్ ను వినియోగించుకోవచ్చు. ఫిబ్రవరి 8న ప్రారంభమైన ఈ ఆఫర్ ఈ నెల 28 వరకూ ప్రతి శని, ఆదివారాల్లో అందుబాటులో ఉంటుంది.ఫ్లిప్ కార్ట్ఐఫోన్ 13, 15, 16 సిరీస్ లపై బీఓబీ కార్డు ద్వారా రూ.5 వేల వరకూ తగ్గింపు పొందే అవకాశం ఉంది. ఈ ఫోన్లను డబ్బులను ఒకేసారి చెల్లించి, లేదా ఈఎంఐల రూపంలో కూడా కొనుగోలు చేయవచ్చు. ఫిబ్రవరి 11 నుంచి 15 వరకూ ఈ ఆఫర్ వర్తిస్తుంది.బీఓబీ కార్ట్ ను ఉపయోగించి అమెజాన్ లో కూడా షాపింగ్ చేయవచ్చు. ఈఎంఐ ద్వారా కొనుగోళ్లపై 7.5 శాతం తక్షణ తగ్గింపుతో పాటు మరో 500 తగ్గింపు లభిస్తుంది. నిబంధనల ప్రకారం వివిధ వస్తువులపై ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఫిబ్రవరి ఒకటి నుంచి 23 వరకూ చెల్లుబాటు అవుతుంది. అలాగే అమెజాన్ లో 2 వీలర్ ఈఎంఐపై రూ.5000 వరకూ తగ్గింపు లభిస్తుంది. కార్డుకు గరిష్టంగా రూ.5 వేలు అందిస్తారు. ఫిబ్రవరి 28 వరకూ వర్తిస్తుంది.ఫ్లిప్ కార్ట్ గ్రోసరీఫ్లిప్ కార్ట్ లో రూ.1500 కంటే ఎక్కువగా చేసిన ఆర్డర్లపై రూ.150 తగ్గింపు అందజేస్తున్నారు. ఫిబ్రవరి 6 నుంచి 14 వరకూ తప్ప మిగిలిన శుక్రవారాల్లో లభిస్తుంది. 28వ తేదీ వరకూ నిబంధనల మేర వర్తిస్తుంది.సూరత్ డైమండ్‌సూరత్ డైమండ్ పై సుమారు రూ.5 వేల తగ్గింపు పొందవచ్చు. బీబీసీఆర్ఎస్2552517385 కోడ్ ను ఉపయోగించిన వారికి ఆఫర్ వర్తిస్తుంది. ఫిబ్రవరి 28 వరకూ చెల్లుబాటులో ఉంటుంది.పోస్ట్ కార్డ్ రిసార్ట్స్‌బీఓబీవీఐపీ కోడ్ ను ఉపయోగించి రూమ్ బుక్కింగ్ పై ఫ్లాట్ రూ.3 వేల తగ్గింపు లభిస్తుంది. ఈ ఆఫర్ ఫిబ్రవరి 28 వరకూ చెల్లుబాటులో ఉంటుంది.గోఐబీబోవిమానాలు, హొటల్ బుక్కింపై 15 శాతం వరకూ తగ్గింపును ప్రకటించారు. జీవోబీవోబీఈఎస్ టీ అనే కోడ్ ను ఉపయోగించి దేశీయ విమానాలు, హొటళ్లపై, అలాగే జీవోబీవోఐఎన్ టీఎఫ్ఈఎస్ టీ అనే కోడ్ ద్వారా అంతర్జాతీయ విమానాలు, హొటళ్ల లో తగ్గింపులు లభిస్తాయి. ఇవి ఫిబ్రవరి 14 వరకూ చెల్లుబాటులో ఉంటాయి.పీవీఆర్ ఐఎన్ వోఎక్స్‌సినిమా టిక్కెట్లు, ఆహార పదార్థాలపై 25 శాతం వరకూ తగ్గింపు పొందే అవకాశం ఉంది. ఫిబ్రవరి 28వ తేదీ వరకూ ఆ ఆఫర్ అందుబాటులో ఉంటుంది.




# ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్ జాబితాలో భారత్ ఏ స్థానం

ఈ పాస్‌పోర్ట్‌లు 190 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తాయి. డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఐర్లాండ్, ఇటలీ, స్పెయిన్ సహా మొత్తం ఏడు దేశాలు ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నాయి. ఈ పాస్‌పోర్ట్‌లు 189 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తాయి.. ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్ జాబితాలో భారత్ ఏ స్థానం.. విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్ట్ ఉండటం తప్పనిసరి. పాస్‌పోర్ట్ లేకపోతే విదేశాలకు వెళ్లలేరు. ప్రతి దేశానికి వేర్వేరు పాస్‌పోర్ట్‌లు ఉంటాయి. ఇండెక్స్ హెన్లీ %ఽ% పార్టనర్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాల పాస్‌పోర్ట్‌లను ర్యాంక్ చేసే నివేదికను విడుదల చేసింది. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్ ఏ దేశానికి చెందినది? ఈ జాబితాలో భారత పాస్‌పోర్ట్ స్థానం ఏమిటి అనే దాని గురించి పూర్తి సమాచారం ఇక్కడ ఉంది.ప్రపంచ ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ హెన్లీ అండ్ పార్టనర్స్, ప్రపంచంలోని 199 పాస్‌పోర్ట్‌లను అవి చేరుకోగల ప్రదేశాల సంఖ్య ఆధారంగా ర్యాంక్ చేసింది. మొత్తం 227 దేశాలలో 193 దేశాలకు వీసా లేకుండా ప్రవేశించడానికి వీలు కల్పిస్తూ సింగపూర్ పాస్‌పోర్ట్ మొదటి స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో జపాన్, దక్షిణ కొరియా పాస్‌పోర్ట్‌లు ఉన్నాయి.ఈ పాస్‌పోర్ట్‌లు 190 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తాయి. డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఐర్లాండ్, ఇటలీ, స్పెయిన్ సహా మొత్తం ఏడు దేశాలు ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నాయి. ఈ పాస్‌పోర్ట్‌లు 189 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తాయి.30 దేశాలకు పాస్‌పోర్ట్‌లతో పాకిస్తాన్ 96వ స్థానంలో, ఇరాక్ 97వ స్థానంలో ఉన్నాయి. 27 దేశాలకు వీసా రహిత ప్రవేశంతో సిరియా 98వ స్థానంలో, 25 దేశాలకు మాత్రమే వీసా రహిత ప్రవేశంతో ఆఫ్ఘనిస్తాన్ 99వ స్థానంలో నిలిచాయి. జాబితాలో అట్టడుగున పడిపోయాయి.భారతదేశం ర్యాంక్ ఎంత? హెన్లీ ఇండెక్స్ నివేదిక ప్రకారం.. ఈ సంవత్సరం భారతదేశం 80వ స్థానంలో ఉంది. 56 దేశాలకు వీసా లేకుండా ప్రవేశించడానికి వీలు కల్పిస్తుంది. మిగిలిన దేశాలు తజికిస్తాన్, అల్జీరియా, ఈక్వటోరియల్ గినియాతో ఈ స్థానాన్ని పంచుకుంటాయి.




# ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకునే వారికి అలెర్ట్.. త్వరపడకపోతే నష్టపోతారంతే

భారతదేశంలోని ప్రజలకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు నమ్మకమైన పెట్టుబడి సాధనంగా మారాయి. ముఖ్యంగా రిటైరైన సీనియర్ సిటిజన్లు ఎఫ్‌డీల్లో పెట్టుబికి ఆసక్తి చూపుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు కూడా కస్టమర్లను ఆకట్టుకోవడానికి ఎఫ్‌డీలపై ఆకర్షణీయ వడ్డీ రేట్లను అందిస్తూ ఉంటాయి. అయితే త్వరలోనే ఎఫ్‌డీల వడ్డీ రేట్లు భారీగా తగ్గించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.దాదాపు ఐదు సంవత్సరాలలో మొదటిసారిగా ఆర్‌బీఐ ఇటీవ రెపో రేటును తగ్గించింది. దీంతో అన్ని బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్ల తగ్గించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. బ్యాంకుల తీసుకునే నిర్ణయం వల్ల ఇది స్థిర రాబడి కోసం ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయని వివరిస్తున్నారు. ఆర్‌బీఐ ఎంపీసీ బ్యాంకులకు రుణాలు ఇచ్చే వడ్డీ రేటు అయిన బెంచ్‌మార్క్ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. రెపో రేటు ఎఫ్‌డీ వడ్డీ రేట్లకు నేరుగా ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే ఎఫ్‌డీ వడ్డీ రేట్లలో ఏవైనా మార్పులు బ్యాంక్ నిర్ణయానికి లోబడి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ తన స్వల్పకాలిక రుణ రేటును 'రెపో రేటు'గా ప్రముఖంగా పిలిచే దానిని తగ్గించినప్పుడు బ్యాంకులు ఎఫ్‌డిలపై వడ్డీ రేట్లను తగ్గిస్తాయి ఎఫ్‌డీలపై రేట్లను తగ్గిస్తే పెట్టుబడి పెట్టే వారు వెనుకంజ వేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ రెపో రేటు తగ్గింపునకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రైవేట్ రుణదాతలు త్వరలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించడం ప్రారంభించే అవకాశం ఉందని వివరినస్తున్నారు. బ్యాంకులు రేట్లను తగ్గించడానికి ముందే అధిక రాబడిని ఆశ్వాదించడానికి కస్టమర్లు వెంటనే ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టాలని వివరిస్తున్నారు. 2021లో కోవిడ్-19 ప్రభావం తర్వాత ఆర్‌బీఐ రెపో రేటును నిరంతరం పెంచడం వల్ల కస్టమర్లు చాలా కాలం పాటు ఎఫ్‌డీలపై అధిక వడ్డీ రేట్లను అందించడం మొదలుపెట్టింది. ఆర్‌బీఐ మే 2022 నుంచి ఫిబ్రవరి 2023 మధ్య రెపో రేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. ఇటీవల అనేక బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించే అంచనాల మధ్య ఎఫ్‌డీ లపై వడ్డీ రేట్లను పెంచాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వంటి మరిన్ని బ్యాంకులు అధిక రాబడిని అందిస్తున్నాయి. అలాగ రెపో రేటు తగ్గింపు గృహ రుణదాతలను ఫ్లోటింగ్-రేటు గృహ రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. దీంతో వారికి నెలవారీ చెల్లించే ఈఎంఐల భారం కొంత మేర తగ్గనుంది.